

# రామనాథం మాస్టారు

పరిమి శ్రీలక్ష్మి

రామనాథం మాస్టారు ఆ రోజుతో రిటైరు అయిపోతారు. నిద్ర లేచినప్పటినుండి ఏదో తెలియని ఆవేదనతో మనస్సంతా కలవరపడింది. నలభైయి సంవత్సరాల ఉద్యోగ జీవితం నాటితో ముగుస్తుంది. స్నానం చేసి అద్దంముందు నుంచుని తిలకం దిద్దుకుంటున్న మాస్టారికి రోజులన్నింటా ఆ రోజు ఒకటే వార్ధక్యం కొట్టవచ్చినట్టుంది. కొత్తగా పెళ్ళి చేసుకొని, పాతికేళ్ళ యువకుడిగా ఆ గ్రామంలో అడుగుపెట్టారు. ఇన్నేళ్ళలో ఎంతమందికో విద్యాదానం చేశారు. ఆ గ్రామంలో ఏ పిల్లవాడికైనా అక్షరాభ్యాసం మాస్టారు చేయాల్సిందే. బడి వదిలాక హైస్కూలులో చేరబోయే పిల్లలకి ఇంటిదగ్గర ట్యూషన్. అలాగని వేలేట్యూషన్‌కి ఏమీ పుచ్చుకునేవారు కాదు. అందుకే ఆయనంటే గౌరవం. అభిమానం. ఆయనదగ్గర చదువుకున్నవాళ్ళు పెద్దపెద్ద ఉద్యోగాల్లో ఉన్నారు. ఎంత పెద్ద ఉద్యోగమైనా, సెలవులకి వస్తే మాస్టారి యింటికి ముందుగా వెళ్ళొంతే తథ్యం. ఎంతో ఆయన వద్ద వినయంగా నమస్కరిస్తే 'నా ఆరోగ్యానికేమి. ప్రశాంతంగా వుంది!' అంటూ వాళ్ళ వాళ్ళ ఉద్యోగాలు, కష్టసుఖాలు, అడిగి తెలుసుకునేవారు. తన విద్యార్థి ఎంత గొప్పవాడైతే ఆయన కంత సంతోషం. తనకన్నా విద్యార్థి ఎంతో గొప్పవాడైనట్టుగా ఆనందించేవారు. అంతెందుకు ఆయనకి ఆ ఆశ, పిల్లల ప్రగతితో సమానం.

కండువా భుజంమీద వేసుకుని గొడుగు చేత్తో పట్టుకుని వీధిలోకి వచ్చారు. ఏమిటో ఆరోజు ఆయనకి ప్రపంచం అంతా 'నువ్వు పనికిరావు' అని వెక్కిరిస్తున్నట్టుంది. నెమ్మదిగా అడుగులో అడుగేసుకుంటూ నడుస్తున్నారు. ఆయన ఒకప్పుడు వెంట వస్తూంటే ఎంత అవసరమైనా లేచి నుంచోవాల్సిందే. ఇక ఆనాళ్ళ సంగతసరే. ఎవరూ వింతగా తప్పుకుని తప్పుకుని పోతారు.

"మాస్టారూ..." కరణంగారు గుమ్మంలో నుంచుని వినయంగా పలికారు.

పరధ్యానంగా ఊ అని ఆగారు మాస్టారు.

"ఈనాటితో రిటైర్ అవుతున్నారటగా".

ముఖమెత్తి చూశారు. కంటినిండా నీరు తిరుగుతోంది. ఇక నుంచోలేక త్వరగా నడిచెళ్ళారు. స్కూలు దగ్గరికి వెళ్ళేసరికి విద్యార్థులు, మిగిలిన టీచర్లు, క్రొత్తగా తనకి రిలీవు చెయ్యడానికి వచ్చినాయన ముందుగా ఉన్నారు.

స్కూలు ముందొకసారి తిరిగి చూశారు. ఆనాడు వచ్చినప్పుడు అక్కడో పూరిపాక. ఒక్కొక్కడే అక్కడ ఉపాధ్యాయుడు. పిల్లలెవరూ బడికి వచ్చేవాళ్ళు కారు. ఇంటింటికివెళ్ళి పిలుచుకునిరావాలి. ఇప్పుడో అక్కడో భవనం. మొత్తం అయిదుగురు ఉపాధ్యాయులు. దాదాపు మూడువందల మంది విద్యార్థులు. తనక్కడ హెడ్మాస్టరు. అలానే అచేతనంగా నుంచుండిపోయిన మాస్టారిని చూసి పక్కనున్న టీచర్లు కంగారుపడ్డారు. ఒకటీచరు ధైర్యంచేసి "రండి మాస్టారూ లోపలికి వెళ్దాం"

అన్నారు. ఈ లోకంలోకి వచ్చిన మాస్టారు చూస్తూ నుంచున్న పిల్లలవంక ఓసారి చూసి బరువుగా నిట్టూర్చారు. ఆఖరు కాలం చెప్పేందుకు ప్యూన్ కిచ్చే పదండాలో చతికిలబడ్డారు. ప్రభుత్వానికి ఎందుకంత కక్ష తన్నెందుకు గెంటివేయాలి? తనకింకా శక్తివుందే. ఆలోచిస్తూ యథాలాపంగా పైకి అనేశారు. "అప్పుడు నేను రిటైర్ ఎలా అవుతాను" ప్రక్కనున్న మాష్టర్లు ఒకళ్ళ ముఖాలు ఒకళ్ళు చూసుకున్నారు.

"మాష్టారూ! ప్యూన్ తలుపు తీశాడు. మీరు లోపలికి రండి" మరో మాష్టారు పిలిచారు.

మాష్టారు లేచి ఆఫీసులోకి వెళ్లారు. టీచర్లు ఆ మనిషి ననుసరించారు.

ప్యూన్ గంటకొట్టాడు. స్టూడెంట్సంతా క్లాసులకి వెళ్లారు.

"మాస్టారండీ ఇవాళ క్లాసులన్నీ నేనే తీసుకుంటాను ఒంటిగంటకి పార్టీ ఇస్తాను" అన్నాడు.

"ఎందుకండి శ్రమ మాష్టారూ" అన్నారు అసిస్టెంటు.

ఆ మాట మాష్టారికి సరాసరి హృదయానికి తాకింది. "ఏమన్నారు శ్రమ... నా పని నాకు శ్రమయా! ఇన్నేళ్ళుగా లేంది ఈ రోజేనా నేను శ్రమ పెట్టాలేంది." ఉక్కిరిబిక్కిరైపడి ఒక్కక్షణం కళ్లు మూసుకున్నారు.

మూడోగంట వినపడింది—

సడన్గా కుర్చీలోనుండి లేచి 'బాక్ పీస్' తీసుకుని "చూడండి కృష్ణారావుగారు నేను అయిదో తరగతికి వెళ్తున్నాను, మీరు మిగతా క్లాసులకి వెళ్లండి"

మాష్టారు ఇంకేమి వినిపించుకోకుండా వెళ్ళిపోయారు. క్లాసులో అడుగు పెట్టగానే పిల్లలంతా నుంచున్నారు. మొదటి పీరియడ్ అన్ని క్లాసుల్లో ప్రార్థన జరుగుతుంది. మాష్టారి కంఠం చాలా శ్రావ్యంగా వుంటుంది. అందుకే విద్యార్థులందరూ మాష్టారి కంఠంతో ఉత్సాహంగా గొంతు కలుపుతారు. ఆ రోజు మాష్టారి కంఠంలో విద్యార్థులకేదో అపశృతి వినపడింది. అందరూ ఆశ్చర్యపోయారు. ప్రార్థన అయ్యాక అటెండెన్సు తీసుకుంటూంటే మాష్టారి కంటనుండి జల జలా కన్నీరు కారింది. లేచి పాఠం చెప్పటానికి పుస్తకం తెరిచారు. 'గాంధీగారి పాఠం' "గాంధీ మహానుభావుడురా. ఆయన ఇప్పటి అన్యాయాలు, అక్రమాలు చూడాల్సి వస్తుందనే పోయారు. ఆయనేమన్నారో తెలుసా, స్వరాజ్యం వచ్చాక ఇంకయన కాంగ్రెసు సంస్థ లక్ష్యం నెరవేరింది. ఈ పార్టీ పేరుతో మీరు పరిపాలనలోకి దిగవద్దు. ఇంక కాంగ్రెసు సంస్థని గౌరవంగా ఆపేద్దాం అన్నారు. అయితే ఆయన మాటలు ఎవ్వరూ వినలేదు. ఆయన బ్రతికుండగానే ఆయన అనుయాయులు ఆయన్ని లెక్క చెయ్యలేదన్నమాట. అందుకే ఆయనవెంటనే రాజకీయాల నుంచి రిటైర్ అయిపోయ్యారు." ఉలిక్కిపడ్డారు. కళ్ళెంబడి నీరు అలానే కారుతోంది. ఓ విద్యార్థి లేచాడు.

'మాష్టారూ, రేపటినుండి మీరు స్కూలుకి రారా మాష్టారూ. మీరు రిటైర్ అయిపోతున్నారా?"

మాష్టారులో ఆవేశం కట్టలు తెంచుకుంది. లేదు నేను రిటైర్ కాను, ఈ స్కూలుని మిమ్మల్ని వదిలి పెట్టి పోను. బిగ్గరగా అరిచారు. ఒరే మీరు చెప్పండిరా నాకు ఓపిక లేదట్రా. నేను ఇంకా ఉపాధ్యాయుడిగా పనికిరానూ. చూశారండిరా ఈ అన్యాయం వీళ్ళంతా కలిసి నన్ను గెంటేస్తున్నార్రా. మీరంతా చెప్పండిరా. నేనెందుకు పోవాలి, ఇది నా బడి. వీళ్ళంతా నా పిల్లలు. నేను వీళ్ళ నొదిలి ఎలా బ్రతుకను. చెప్పండి. అన్యాయం నన్ను రిటైరయి పొమ్మనటం అన్యాయం. 'అబ్బ...' గుండె పట్టుకుని ప్రక్కకి ఒరిగారు. పిల్లలంతా ఘొల్లుమన్నారు. మిగతా టీచర్లు ప్యూన్ అంతా వచ్చారు. మాష్టారు పడిపోయారు. హాస్పిటలుకి తీసుకుని వెళ్ళారు. ఆనేమాట క్షణంలో ఊరంతా ప్రాకింది. వందలాది స్త్రీ పురుషులు ఆసుపత్రి దగ్గర గుమిగూడారు. మాష్టారి భార్య కాంత కూతురు విజయ, కొడుకులు రామూ, గోపి అంతా ఏడుస్తూ ఆసుపత్రి కెళ్లారు.

మాష్టారిని డాక్టర్ ప్రభాకర్ ఆసుపత్రిలో



చేర్చారు. ప్రభాకర్ మాష్టారి పూర్వ శిష్యుడే. యం. బి. బి. యస్. చదివి ఉన్న ఊర్లో ఉన్న పొలం చూసుకుంటూ ప్రాక్టీసు పెట్టాడు. తండ్రిపోయాక తాను ఉన్న ఊరుని పొలాన్ని వదిలి ఎక్కడికి వెళ్ళటంలేదు. పుత్రవాడైనా మాస్టారిని మించి ఉంటాడు.

డాక్టర్ పరీక్షచేసి, "హార్ట్ స్ట్రోక్" వచ్చిందన్నాడు. మాటేమి చెప్పే స్థితిలో లేరన్నాడు. ఇంజక్షన్ ఇచ్చాడు...

కాంతమ్మ పిల్లల్ని ఎవరూ ఓదార్చలేక పోతున్నారు—

పది నిముషాలకి మాష్టారు కళ్ళు తెరిచారు.

'ఏవండీ నేనండీ. ఏమిటిలా చూస్తారు. మాట్లాడండి...' అంటూ కాంతమ్మ ఆర్తంగా చూసింది.

'నాన్న మాట్లాడు నాన్నా. నువ్విలా చూస్తుంటే భయం వేస్తోంది నాన్నా' పిల్లలు దగ్గరికి వెళ్లారు విజయ నోట్లో గుడ్డకుక్కుకుని ఏడుస్తోంది.

మాష్టారు ఓసారి పిల్లలందరిని దగ్గరకు తీసుకున్నారు—

'కాంతా! ఏడుస్తున్నావా కాంతా! అప్పుడు నీకు ఏమీ మిగల్చిపోతున్నాను. ఆ అమ్మాయి పెళ్ళి చెయ్యండి అని నువ్వెంత చెప్పినా విన్నాను కాను. పిల్లల్ని నీకు అప్పజెప్పి ఆకాంతగా వెళ్ళిపోతున్నాను కాంతా'.

'ఛ! ఏం మాటలండీ. మీరు బ్రతకాలి...'

'పిచ్చి కాంతా! నేను రిటైర్ అయిపోయాను కాంతా. ప్రొద్దున్న ఉద్యోగంనుండి రిటైర్ అయ్యానన్నారు. అది అబద్ధం ఇప్పుడు మాత్రం జీవితం నుండి రిటైర్ అయిపోతున్నాను. ఒక్కటే బాధ కాంతా, మిమ్మల్ని దిక్కులేని పక్షుల్నిచేసి పోతున్నాను. బాబూ రామూ, గోపీ నేను మీకుఅన్యాయం చేసి వెళ్తున్నానురా. 'అమ్మా విజయా' మావయ్యా నాన్న నాకు పెళ్ళిచెయ్యకుండా పోతున్నాడని తిట్టుకుంటావా తల్లి. ఏం చెయ్యనమ్మా నేను రిటైర్ అయిపోవాల్సి వచ్చింది జీవితంనుండి...

వెనకాల నుంచునివున్న డాక్టర్ ఏదో నిర్ణయం తీసుకున్నవాడల్లే ముందుకి వచ్చాడు.

"ఏం బాబూ ప్రభాకర్. నేను పోతున్నానుకదూ."

"మాష్టారూ నాదో కోరిక మీరు అంగీకరిస్తే."

"ఏం బాబూ ఈ మనిషి మాష్టారు ఇంకేమివ్వగలడు బాబూ."

"మాష్టారూ...మీ రంగీకరిస్తే విజయని నేను భార్యగా స్వీకరిస్తాను."

మాష్టారి ముఖంలో ఓ కాంతిరేఖ తోచింది. ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యారు.

"బాబూ ప్రభాకర్ ఏమిటి నాయనా నువ్వంటోంది ఇది నిజమా."

"నిజం మాష్టారూ. ఇది నేను నా మాష్టారికిస్తున్న గురుదక్షిణ మాష్టారూ. మీ సంసారానికి ఏ కొరవాలేకుండా నేను చూస్తాను. రామూ, గోపిలను చదివిస్తాను. పెద్దవాళ్ళని చేస్తాను—

"బాబూ. నీ ఋణం నేనెలా తీర్చుకోగలను నాయనా. నే నార్జించిన సంపదంతా నా శిష్యులే అనుకునే నా భావన నిజమైనా నాయనా. ఇంకేం లోటు—మళ్ళీ స్ట్రోక్ వచ్చింది. మాష్టారు బాధగా మూలుగుతున్నారు. మెల్ల మెల్లగ తెలివి తప్పుతోంది. 'నేను నేను రిటైర్ కాను...' అని కలవరిస్తున్నారు. రెండన్నా దెబ్బతో హార్ట్ ఫెయిల్ అయిపోయింది. అప్పుడు గాంధీగారు ప్రార్థనకి వచ్చారు అన్నా...

రామనాథం మాష్టారి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.

ఆ కిరణాలతో సకల ప్రపంచానికి వెలుగు నిచ్చిన భానుడస్తమించాడు. లోకమంతా చీకటై పోయింది—

★